RNI NO.TELTEL/2023/90455

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి 7382966665 7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 132 సోమవారం, మార్చి 10 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH




- ఛాంపియన్స్ ట్రోఫీ టీమిండియా కైవసం ఫైనల్లో కివీస్ చిత్తు
- రోహిత్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆదుకున్న శ్రేయస్, అక్షర్
- దేశవ్యాప్తంగా అంబరాన్నంటిన అభిమానుల సంబరాలు
- టీమిండియాకు ప్రధాని మోడీ, సిఎం రేవంత్ అభినందనలు

ప్రతిష్ఠాత్మకమైన ఐసిసి వన్డే ఛాంపియన్స్ ట్రోఫీని టీమిండియా సొంతం చేసుకుంది. ఆదివారం దుబాయ్ వేదికగా న్యూజిలాండ్‌తో చివరి వరకు ఆసక్తికరంగా జరిగిన ఫైనల్లో భారత్ 4 వికెట్ల తేడాతో జయకేతనం ఎగురవేసింది. ఈ క్రమంలో గతంలో ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో కివీస్ చేతిలో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకుంది. 12 ఏళ్ల తర్వాత ఈ టోర్నీలో టీమిండియా విజేతగా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన టీమిండియా 49 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. దీంతో దేశవ్యాప్తంగా అభిమానులు సంబరాల్లో మునిగి పోయారు. రోడ్లపైకి వచ్చి టపాసులు కాలుస్తూ, స్వీట్లు పంచుకుని ఆనందాన్ని వ్యక్తపరిచారు. భారత విజయంపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. టీమిండియాకు అభినందనలు తెలిపారు.

# బలహీన వర్గాల రిజర్వేషన్లను పురిటిలోనే గొంతు నొక్కే కుట్రలు

- బీసీలంతా శక్తియుక్తులు ప్రదర్శించి తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది
- తెలంగాణ సాధన, పునర్నిర్మాణంలో పద్మశాలీల పాత్ర మరువలేనిది
- 17వ అఖిల భారత పద్మశాలి, 8వ తెలంగాణ పద్మశాలి సంఘం మహాసభల్లో సీఎం రేవంత్ రెడ్డి



/హైదరాబాద్, మార్చి 09: బలహీన వర్గాల రిజర్వేషన్లకు సంబంధించి పురిటిలోనే గొంతు నొక్కాలని సాగుతున్న కుట్రలను బీసీలంతా శక్తియుక్తులు ప్రదర్శించి తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి దేశంలోనే మొట్ట మొదటగా తెలంగాణలో పునాది రాయి పడిందన్నారు. 17వ అఖిల భారత పద్మశాలి, 8వ తెలంగాణ పద్మశాలి సంఘం మహాసభల్లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. దేశం మొత్తంమీద కులగణన జరగాలని, రిజర్వేషన్ల విషయంలో 50 శాతం గరిష్ట నిబంధనను సడలించాలన్న డిమాండ్ కు అనుగుణంగా మొట్ట మొదటగా తెలంగాణలో పునాదిరాయి పడిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా కులగణన చేపట్టాం. దానిపై కొందరు కావాలని తప్పుల తడక అని విమర్శిస్తున్నారే గానీ వివరాలు 2లో

# వాణిజ్య సంబంధాల బలోపేతానికే టారిఫ్ కట్స్.. ట్రంప్ ఒత్తిడేం లేదు..!



న్యూఢిల్లీ ,మార్చి 09: భారత్ అధికంగా సుంకాలు వసూలు చేస్తోందన్న విషయాన్ని తాను బహిరంగంగా లేవనెత్తడం వల్లే ఆ దేశం సుంకాలను తగ్గించేందుకు అంగీకరిం చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పుకోవడంపై భారత్ స్పందించింది. ట్రంప్ వ్యాఖ్యలను భారత అధికారిక వర్గాలు తోసిపుచ్చాయి. సుంకాల తగ్గింపు చర్యలు నిజమే అయినా ట్రంప్ ఒత్తిడి ఈ నిర్ణయం తీసుకోలేదని తెలిపాయి. అభివృద్ధి చెందిన దేశాలతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడానికే ఈ చర్యలు తీసుకున్నట్లు చెప్పాయి. గతంలో చేసుకున్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల నేపథ్యంలో వరుసగా ఆస్ట్రేలియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, స్విట్జర్లాండ్, నార్వే లాంటి దేశాలపై భారత్ సుంకాలను తగ్గించిందని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇప్పుడు ఐరోపా సమాఖ్యతో, యూకేతో పలు వివరాలు 2లో



# తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు


/హైదరాబాద్, మార్చి 09:తెలంగాణలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. నాలుగు స్థానాల్లో ఒక స్థానాన్ని సీపీఐకి కేటాయించింది. మిగిలిన మూడు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి వివరాలు 2లో

## 11న బీఆర్ఎస్ శాసనసభా పక్ష సమావేశం



/హైదరాబాద్, మార్చి 09:రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో తెలంగాణ భవన్‌లో మంగళవారం (మార్చి 11) మధ్యాహ్నం ఒంటి గంటకు బిఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. ఈ మేరకు ఆదివారం బిఆర్ఎస్ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రధాన ప్రతిపక్ష నేత కె.చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు హాజరుకానున్నారు. ఈ నెల 12 నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై సంబంధించి బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలకు కెసిఆర్ దిశా నిర్దేశం చేయనున్నారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన ప్రతిపక్ష నేత కెసిఆర్ హాజరుకావాలని నిర్ణయంతీసుకున్నట్లు సమాచారం.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్..



/హైదరాబాద్, మార్చి 09:బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ పేరు ఖరారైంది. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. రేపు ఉదయం దాసోజు శ్రవణ్ నామినేషన్ వేయనున్నారు. నామినేషన్ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆదేశించారు. రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ఆయా స్థానాలకు ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. 10వ తేదీ వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించింది. నామినేషన్ల విత్‌డ్రాకు 13 వరకు అవకాశం ఉంది. 20న ఎన్నికలు జరగనుండగా అదే రోజు ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఆధారంగా మూడు కాంగ్రెస్‌కు, ఒకటి బీఆర్ఎస్‌కు వస్తాయి. ఐదో స్థానం కోసం కాంగ్రెస్‌కు ఎంఐఎంతో పాటు మరికొన్ని ఓట్లు అవసరమవుతాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్‌లను ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఖరారు చేసినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. మరో ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి కాంగ్రెస్ కేటాయించింది. ఆ స్థానానికి చాడ వెంకటరెడ్డిని ఖరారు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.



# కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్..

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఒకరి మృతదేహం లభ్యం.. !

అచ్చంపేట, మార్చి 9 : దోమల పెంట ఎస్-ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదంలో చిక్కుకు న్న 8 మంది కార్మికుల ఆచూకీ కోసం 16 రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. అయితే టన్నెల్ లోపల చివరి భాగంలో టీబీఎం మిషన్ కింద ఒక కార్మికుడి మృతదేహం లభ్యమైందని రెస్క్యూ బృందాల ద్వారా తెలిసింది. ఒక చేయి బయట పడటంతో అట్టి మృతదేహం బయటకు తీయడానికి మట్టిని తవ్వుతున్నారు. సాయంత్రం వరకు మరో రెండు మృతదేహాలు బయటపడే అవకాశాలు కనిపిస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. 12 సంస్థలకు చెందిన రెస్క్యూ బృందాలు మూడు షిఫ్టులుగా టన్నెల్‌లోకి వెళ్లి సహాయక చర్యలు చేపడుతున్నారు. రాత్రి వెళ్లిన రెస్క్యూ బృందానికి ఒక కార్మికుడి మృతదేహం కనిపించడంతో వెలికి తీస్తున్నారు. మరో రెండు మృతదేహాలు అక్కడే ఉండొచ్చని తవ్వకాలు జరుపుతున్నారు. అయితే అధికారులు మృతదేహం లభ్యమైన విషయాన్ని గోప్యంగా ఉంచారు. ఇంకా బయటకు చెప్పడం లేదు. లోపలికి వెళ్లిన రెస్క్యూ బృందం ఒక మృతదేహాన్ని గుర్తించి ఉదయం బయటకు వచ్చినట్లు తెలిసింది. **అంబులెన్సుల ద్వారా నాగర్ కర్నూల్ ఆసుపత్రికి..** బయటకు తీసిన మృతదేహాలను అంబులెన్సుల వివరాలు 2లో

# చేనేత రుణాల మాఫీ

- చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



/హైదరాబాద్, మార్చి 09:చేనేత కార్మికుల రుణాల మాఫీ చేస్తూ నేతన్నలకు ప్రజాపాలన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు లక్ష రూపాయలలోపు రుణాలు కలిగి ఉన్న చేనేత కార్మికుల రుణాలను మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు(జీవోనెం.56) జారీచేసింది. ఈ సందర్భంగా చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ చేనేత పరిశ్రమకు పునర్జీవం కోసం ప్రభుత్వం వివరాలు 2లో

## వాణిజ్య సంబంధాల బలోపేతానికే టారిఫ్ కట్స్.. ట్రంప్ ఒత్తిడేం లేదు..!

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందాల కోసం చర్చలు జరుగుతున్నాయని, ఈ క్రమంలోనే అగ్రరాజ్యంతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి సుంకాలను తగ్గించాలని న్యూఢిల్లీ నిర్ణయం తీసుకుందని తెలిపారు. అంతేతప్ప అమెరికా భారత్‌పై విధించనున్న సుంకాల భయంతో కాదని అన్నారు.అయితే.. వ్యవసాయ ఉత్పత్తులు మినహా అన్ని వస్తువులపై సుంకాలను తగ్గించాలని అమెరికా భారత్‌ను కోరింది. వాస్తవానికి భారత్‌కు అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. గత ఏడాది ఇరుదేశాల మధ్య వాణిజ్యం రికార్డు స్థాయిలో 118.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. 2030 నాటికి దీన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్యంతో భారత్ ముందుకు వెళ్తోంది.కాగా భారత్, చైనా సహా పలు దేశాలపై భారీ సుంకాలు విధించనున్నట్లు ట్రంప్ పలుమార్లు చెప్పారు. భారత్‌ను టారిఫ్ కింగ్‌గా అభివర్ణి స్తూ.. భారత్ తన వస్తువులపై భారీగా సుంకాలు విధిస్తోందని ఆరోపించారు. ఏప్రిల్ 2న భారత్, చైనా దేశాలపై తాము విధించే సుంకాలు అమెరికా దశను మార్చనున్నాయని అన్నారు.

## కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్..

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా నాగర్ కర్నూల్ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి సొంత రాష్ట్రాలకు పంపించేందుకు జిల్లా కలెక్టర్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ రఘునాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. రాత్రి రెవెన్యూ అధికారులు నాగర్ కర్నూల్ నందు హాస్పిటల్ కి వెళ్లి అంబులెన్సులను, సిబ్బందిని అలర్ట్ చేశారు.ఆదివారం ఎప్పుడైనా మృతదేహాలు బయటకు వస్తాయని డాక్టర్లు, సిబ్బంది, అంబులెన్సులు రెడీగా ఉండాలని అలర్ట్ చేశారు. టన్నెల్ లోపల భారీగా శిథిలాలు, మట్టి, బురద చేరడంతోపాటు మరో పక్క భారీగా నీళ్లు ఉబికి వస్తుండటంతో రెస్క్యూ ఆపరేషన్‌కు ఇబ్బందిగా మారింది. మృతదేహాలను వెలిగితీసేందుకు అధికారులు, రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నారు.తవ్వుతున్న క్రమంలో దుర్వాసన వస్తుందని చెబుతున్నారు. కేరళకు చెందిన రెండు క్యాడవర్ డాగ్స్ లతో స్క్వాడ్ బృందం టన్నెల్లోకి మరోసారి లోపలికి వెళ్లారు. లోపల క్యాడవర్ డాగ్స్, జీపీఆర్ డేటా ఆధారంగా గుర్తించిన స్థలాల్లో తవ్వకాలు జరుపగా ఒక మృతదేహం లభ్యం కావడంతో మిగిలిన మృతదేహాలను కూడా గుర్తించడానికి మరోసారి క్యాడవ ర్ డాగ్స్ బృందం లోపలికి వెళ్లారు. ఒక మృతదేహం బయట పడటంతో సహాయక చర్యలను మరింత వేగవంతం చేశారు.

## చేనేత రుణాల మాఫీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నాలు చేపట్టిందని, అందులో భాగంగా తొలిదశలో నేతన్నలకు ఉన్న లక్ష లోపు రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో చిన్నచూపుకు గురైన చేనేత రంగాన్ని ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి గాడిలో పెట్టేందుకు అనేకమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. చేనేత ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేయడం ద్వారా నేతన్నలకు నిరంతర ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని ,దీంతో వారి జీవనోపాధి మెరుగుపడడమే కాకుండా చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ నిర్ణయం దోహదం చేస్తుందన్నారు. చేనేత రంగంలో వస్తున్న సాంకేతిక అంశాలను ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేసుకునేవిధంగా కొండ లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ సంస్థను ఏర్పాటుచేసుకోవడంతో పాటు వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో యార్న్ డిపో స్థాపించి వాటికి రూ.50 కోట్ల కార్పస్ ఫండ్ మంజూరు చేసిన విషయాన్ని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణ చేనేత అభయహస్త పథకం అమలుచేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నేతన్న చేయూత పథకం ద్వారా రూ,290.09 కోట్లతో 36,133 మంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూర్చామని, టెస్కో సంస్థకు రూ.494.48 కోట్లు విడుదల చేసి చేనేత సహకార సంఘాలు, ఎస్ఎస్ఐ, మాక్స్ సంస్థలకు పెండింగ్ చెల్లింపులు చేశామని మంత్రి వివరించారు.

## నేడు గ్రూప్- 1 అభ్యర్థుల ప్రావిజనల్ మార్కుల వివరాలు వెల్లడి

/హైదరాబాద్, మార్చి 09:రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నిర్వహించిన రాత పరీక్షల్లో అభ్యర్థులు పొందిన అభ్యర్థులు సాధించిన ప్రొవిజినల్ మార్కుల వివరాలను టిజిపిఎస్సి సోమవారం ప్రకటించనున్నది. గ్రూప్ -1 పోస్టుల భర్తీకి నిర్వహించిన ప్రధాన పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితా వెల్లడికి టిజిపిఎస్సి తుది పరిశీలన కొనసాగి స్తోంది. ముందుగా గ్రూప్ 1 ప్రధాన పరీక్షలలో అభ్యర్థుల మార్కులను వెల్లడించి, ఆ తరువాత అభ్యంతరాలున్న వారి నుంచి రీ కౌంటింగ్‌కు దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఆ ప్రక్రియ ముగిసిన

## బలహీన వర్గాల రిజర్వేషన్లను పురిటిలోనే గొంతు నొక్కే కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

తప్పులెక్కడ ఉన్నాయో చెప్పడం లేదు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో రిజర్వేషన్లు వస్తే పరిపాలన బీసీల చేతుల్లోకి వెళుతుందని, వారి హక్కులను కాలరాయాలని అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి మీ అభ్యున్నతి కోసం పాటుపడుతా, రాజకీయంగా, విద్య, ఉద్యోగ పరంగా పిల్లల భవిష్యత్తు, వృత్తుల కోసం, వృత్తుల్లో నైపుణ్యం పెంచుకోవడం వంటి ఉజ్వల భవిష్యత్తు కోసం అవసరమైన ప్రణాళికలతో వస్తే ప్రభుత్వం అండగా నిలబడుతుంది. మీ హక్కులలో గట్టిగా సమిష్టిగా నిలబడండి. స్వర్గీయ కొండాలక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం సర్వస్వం త్యాగం చేశారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి సాధించుకోవడమే కాకుండా దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టుకున్నాం. ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలన్న విజ్ఞప్తిని పరిశీలించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. తెలంగాణ సాధనలో తెలంగాణ పునర్నిర్మాణంలో పద్మశాలీల పాత్ర మరువలేనిది. ఈరోజు అనేక మందికి రాజకీయ నిలువనీడనిచ్చింది పద్మశాలీలే, రైతన్నలకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో నేతన్నలకు కూడా ఈ ప్రభుత్వం అంతే ప్రాధాన్యతనిస్తుంది. రాష్ట్రంలో స్వయం సహాయ సంఘాల్లో 65 లక్షల మంది సభ్యులకు ఏటా రెండు నాణ్యమైన చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. అందుకు అవసరమైన రూ.1 కోటి 30 లక్షల చీరలను తయారు చేసే బాధ్యత పద్మశాలీలకు అప్పగించాలని నిర్ణయించాం అన్నారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన బతుకమ్మ చీరల బకాయిలు, కరెంటు బకాయిలు, బీమా డబ్బులను ఈ ప్రభుత్వం చెల్లించిందన్నారు. సోలాపూర్‌లో మన పద్మశాలీ సోదరులే అక్కడ స్థిరపడ్డారు. అక్కడ మార్కండేయ భవన నిర్మాణం కోసం రూ.1 కోటి మంజూరు చేస్తున్నాం అన్నారు. సోలాపూర్, బీవాండి, వర్లి వంటి అనేక ప్రాంతాల్లో మన సిరిసిల్ల సోదరులు స్థిరపడ్డారని పేర్కొంటూ ముఖ్యమంత్రి బీసీలు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం సమిష్టిగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ తో పాటు పద్మశాలీ నేతలు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

పేర్లను ఖరారు చేసినట్టు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యేల కోటా నుంచి ఐదు ఎమ్మెల్సీల ఎన్నికకు ఈ నెల 10వ తేదీలోగా నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఆధారంగా మూడు కాంగ్రెస్‌కు, ఒకటి బిఆర్ఎస్ కు వస్తాయి. ఐదో స్థానం కోసం ఎంఐఎంతోపాటు మరికొన్ని ఓట్లు అవసరమవుతాయి. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారు ఓట్లు వేస్తే కాంగ్రెస్‌కు నాలుగో సీటు లభించే అవకాశం ఉన్నా సుప్రీంకోర్టులో కేసు నేపథ్యంలో ఈ ఎమ్మెల్యేలు ఎలాంటి వైఖరి తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమకు ఎమ్మెల్సీ స్థానం ఇవ్వాలని సీపీఐ కోరింది. సీపీఐ అగ్ర నాయకత్వం కూడా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మాట్లాడారు. దీంతో ఆ పార్టీకి ఒక స్థానం కేటాయించారు. అభ్యర్థి ఎంపికపై ఇప్పటికే సీపీఐ రాష్ట్ర కార్యవర్గం చర్చిస్తోంది. ఆ పార్టీ తరపున ఎమ్మెల్సీ ఆశావహుల్లో నెల్లికంటి సత్యం యాదవ్, చాడ వెంకటరెడ్డి ఉన్నారు. సీపీఐ అభ్యర్థిని ప్రకటించే అవకాశముంది.మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ : టీడీపీ లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఉత్కంఠకు తెరపడింది. పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర కసరత్తు తర్వాత మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించారు. కావలి గ్రీష్మ(ఎస్సీ), బీద రవిచంద్ర (బీసీ), బీటీ నాయుడు (బీసీ)కు అవకాశం కల్పించారు. సోమవారంతో నామినేషన్ గడువు ముగియనుండటంతో ఎంపికైన అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకుంటున్నారు.

## భారత్‌కు యుద్ధం ముప్పు



న్యూఢిల్లీ ,మార్చి 09: రెండు పొరుగు దేశాల నుంచి ఏక కాలంలో భారత్‌కు యుద్ధం ముప్పు పొంచి ఉందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో సైనిక సన్నద్ధత, సరిహద్దుల వెంబడి పరిస్థితులు, బంగ్లాదేశ్ తదితర అంశాలపై అడిగిన ప్రశ్నలకు ద్వివేది సమాధానం ఇచ్చారు. భారత్‌కు వ్యతిరేకంగా చైనా, పాకిస్తాన్ కుమ్మక్కు అవుతున్నాయని ఆయన నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి కేంద్ర బిందువు అయిన పాక్ మన పొరుగున ఉన్న ఏ దేశంతోనైనా సన్నిహిత సంబంధాలు పెట్టుకోవడం ఆందోళనకరమని ఆర్మీ చీఫ్ అన్నారు.ఎందుకంటే ఆ దేశాన్ని కూడా పాక్ ఉగ్రవాద చర్యలకు ఉపయోగించుకునే అవకాశం ఉండడమేనని ఆయన అన్నారు. చైనాలో తయారైన సైనిక ఉత్పత్తులను పాక్ వినియోగిస్తోందని, కుమ్మక్కుకు సంబంధించి ఇప్పుడు ఉన్న పరిస్థితి ఇది అని ఆయన చెప్పారు. ఆ రెండు దేశాల మధ్య కుట్రపూరిత సంబంధాలు ఉన్నాయన్న వాస్తవాన్ని భారత్ అంగీకరించక తప్పదని ఆయన స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌కు సంబంధించి ఇప్పుడే ఒక నిర్ణయానికి రావడం తొందరపాటు అవుతుందని ఆయన అన్నారు. అయితే, భారత్, బంగ్లాదేశ్ మధ్య సైనిక బంధం బలంగానే ఉందని ద్వివేది తెలిపారు.

## యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక..



/హైదరాబాద్, మార్చి 09:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మరింత వేగం పెంచాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా యుద్ధ ప్రతిపాదికన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.రెండు, మూడు రోజుల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఆదివారం రాత్రి మంత్రి తన నివాసంలో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ "ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల ను నిర్మించి ఇవ్వడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ లక్ష్యాలకు, ఆలోచనల ప్రకారం కలెక్టర్లు పనిచేయాలి. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కలెక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలి. ఇందిరమ్మ ఇండ్ల పథకం పై కలెక్టర్లకు ఏమైనా సందేహాలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలి. కాలయాపన చేయకూడదు. లబ్ధిదారుల ఎంపికలో స్థానిక శాసన సభ్యుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి

## ఐసీసీ వన్డే ఛాంపియన్స్ ట్రోఫీ-2025 విజేత ఇండియన్ క్రికెట్ టీంకి అభినందనలు: మంత్రి పొన్నం ప్రభాకర్



/హైదరాబాద్: ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 లో కప్ సాధించిన టీమ్ ఇండియా కు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపారు. దుబాయ్ లో జరిగిన ఫైనల్ భారత్ విజయం సాధించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఛాంపియన్స్ ట్రోఫీ ఆద్యంతం జట్టు సమిష్టిగా పోరాడుతూ విజయం సాధించిందని కొనియాడారు. కెప్టెన్ రోహిత్ శర్మ బృందానికి మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. దుబాయ్ లో న్యూజిలాండ్ తో ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఐసీసీ ఛాంపియన్స్ ఫైనల్ మ్యాచ్ లో టీమ్ ఇండియా ఘన విజయం సాధించటం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు.

## అడ్‌హాక్ జడ్జీల నియామకానికి సిఫార్సులకు కేంద్రం నిరీక్షణ



/న్యూఢిల్లీ ,మార్చి 09: పెండింగ్ కేసుల సంఖ్య పెరుగుదల దృష్ట్యా హైకోర్టుల్లో అడ్‌హాక్ న్యాయమూర్తుల నియామకానికి సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చి నెలపైనే కాగా కేంద్ర ప్రభుత్వానికి అభ్యర్థుల పేర్లతో ఆయా హైకోర్టుల నుంచి ఇంకా ప్రతిపాదనలు అందలేదు. 18 లక్షలకు పైగా క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉండడాన్ని సుప్రీం కోర్టు పరిగణనలోకి తీసుకుని తమ మంజూరు సంఖ్యలో పది శాతానికి మించకుండా అడ్‌హాక్ న్యాయమూర్తులను నియమించుకోవడానికి హైకోర్టులకు సుప్రీం కోర్టు జనవరి 30న అనుమతి ఇచ్చింది. కేసుల పెండింగ్‌ను తట్టుకోవడానికి హైకోర్టుల్లో అడ్‌హాక్ జడ్జీలుగా విశ్రాంత న్యాయమూర్తుల నియామకానికి రాజ్యాంగంలోని 224ఎ అధికరణం అనుమతిస్తోంది.అడ్‌హాక్ జడ్జీల నియామకం నిమిత్తం ఆయా హైకోర్టు (హెచ్‌సి) కొలీజియాల నుంచి ఎటువంటి సిఫార్సూ కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖకు అందలేదని అభిజ్ఞ వర్గాలు తెలిపాయి. నిర్దేశిత ప్రక్రియ ప్రకారం, హెచ్‌సి జడ్జీలుగా నియామకానికి అభ్యర్థుల పేర్లతో ఆయా హైకోర్టు కొలీజియాలు సిఫార్సులను న్యాయ మంత్రిత్వశాఖలోని జస్టిస్ విభాగానికి పంపుతాయి. ఆ సిఫార్సులను సుప్రీం కోర్టు కొలీజియానికి పంపే ముందు అభ్యర్థులకు సంబంధించిన ఇతర వివరాలను ఆ విభాగం చేరుస్తుంది. ఆ తరువాత ఎస్‌సి కొలీజియం తుది నిర్ణయం తీసుకుని, ఎంపిక చేసిన వ్యక్తులను న్యాయమూర్తులుగా నియమించేందుకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. కొత్తగా నియుక్తుడైన జడ్జీ 'నియామక పత్రం'పై రాష్ట్రపతి సంతకం చేస్తారు. అడ్‌హాక్ జడ్జీల నియామకం ప్రక్రియ దాదాపు ఒకే విధంగా ఉంటుంది. కాకపోతే నియామక పత్రంపై రాష్ట్రపతి సంతకం చేయరు. కానీ, అడ్‌హాక్ జడ్జీల నియామకానికి రాష్ట్రపతి ఆమోదాన్ని కోరతారు.

## నేను మోదీ రాజకీయవారసుడిని కాను: యోగి ఆదిత్యనాథ్

/న్యూఢిల్లీ ,మార్చి 09: తాను ప్రధాని నరేంద్ర మోదీ రాజకీయ వారసుడి గా కన్నా.. ప్రజాసేవకే అంకితం అవుతానని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పష్టం చేశారు. తాను ఎవరికీ వారసుడిని కానని ఆయన అన్నారు. ఢిల్లీ కి ఉన్నతపదవికి వెళ్లే కన్నా.. గోరఖ్ పూర్ కు వెళ్లేందుకే తాను ఇష్టపడతానని యోగి వివరించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవ చేయడమే ఇష్టపడతానని, ప్రజలకు సేవచేయడమే తన కర్తవ్యంగా భావిస్తానని యోగి అన్నారు.. ఇండియా టుడే నిర్వహించిన కాంక్లేవ్ లో ఆయన ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.బీజేపీలో మీ రాజకీయ భవిష్యత్ ఏమిటన్న ప్రశ్నకు.. నేను ఎవరికీ వారసుడిని కాను. నేను యోగిని. భరతమాత సేవకుడిని. ఉత్తరప్రదేశ్ ప్రజలకు సేవ చేసే బాధ్యతలు నాకు అప్పగించారు.శక్తి వంచన లేకుండా నేను నా విధులను నిర్వహిస్తున్నానని యోగి స్పష్టంగా సమాధానం ఇచ్చారు. తనకు పార్టీ అవకాశం ఇస్తే.. తాను ఢిల్లీ కన్నా..గోరఖ్ పూర్ మఠానికి వెళ్లిపోతానని ఆదిత్యనాథ్ అన్నారు. గోరఖ్ పూర్ కు తిరిగి వెళ్లిపోయేందుకే తాను ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని.. అదే మరో సారి స్పష్టం చేస్తున్నానని యోగి వివరించారు. మహా కుంభమేళాలో జనవరి 29న జరిగిన తొక్కిసలాటలో 30 మంది మరణించారని, తెలిపారు. తమ ప్రభుత్వం మరణాల సంఖ్యను దాచి పెడుతోందని వస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు.2027లో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధిస్తుందని యోగీ ధీమా వ్యక్తం చేశారు. ఆ ఎన్నికలు 80-20 కాగలవని అన్నారు. .అంటే బీజేపీ 80 శాతం సీట్లు మిగతావారు 20 శాతం పొందగలరని పరోక్షంగా చెప్పారు.



## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన నర్సారెడ్డి



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:**గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆదివారం దుద్దెడ, రాంపల్లి గ్రామాల్లో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్లే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని, పల్లెల్లో అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిపారు, అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్, కొండపాక మండల అధ్యక్షులు వాసరి లింగారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేశం, పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్, పెద్ద అంకుల్ శ్రీకాంత్ గౌడ్ అడ్వకేట్, కొమ్ము మల్లికార్జున, సుదర్శన్, పరశురాములు, అంజయ్య, సిద్ధులు, రాజు, నరసింహులు, మిద్దె సురేష్, యాదగిరి, శ్రీను, అంజయ్య, భాస్కర్, తిరుపతి రెడ్డి, రవి, శంబయ్య, నారాయణ, గ్రామ సెక్రెటరీ చక్రపాణి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అనాధలకు అన్నదానం చేసిన

### బొడ్డు మల్లేష్ స్రవంతి దంపతులు



**మనప్రజాప్రతినిధి//నల్గొండ జిల్లా శాలిగౌరారం:** శాలిగౌరారం గ్రామానికి చెందిన బొడ్డు మల్లేష్ స్రవంతి పెళ్లిరోజు సందర్భంగా ఈరోజు సూర్యాపేట అపూర్వ దివ్యాంగుల రెసిడెన్షియల్ పాఠశాలలో చేయూతనిద్దాం పౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది మందికి అన్నం పెట్టడం చాలా సంతోషంగా ఉంది అన్నారు అదే విధంగా ప్రతి సంవత్సరం వచ్చి నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు ఈ కార్యక్రమంలో చేయూతనిద్దాం ఫౌండేషన్ చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ కుటుంబానికి ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ మానవ సేవే మాధవ సేవ అన్నారు

## అతి తక్కువ ఖర్చుతో వైద్యం

### కార్పొరేట్ హాస్పిటల్లో లక్షలలో అయ్యే వైద్యం అతి తక్కువ ఖర్చుతో వైద్యం చేసిన పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్



**మనప్రజాప్రతినిధి//ఎల్బీనగర్:**కార్పొరేట్ హాస్పిటల్స్‌లో లక్షల్లో ఆయ్యే వైద్య ఖర్చు ఎల్‌బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధి రాక్ టౌన్ కాలనీ లో పవన్ సాయి హాస్పిటల్ లో అతీతక్కువ ఖర్చుతో జనహృదయ నేత మేనేజింగ్ డైరెక్టర్ ఆలేటి శ్రీనివాస్‌గౌడ్ గారి సారథ్యంలో ఆత్మకూర్ మండలం ఏపూర్ గ్రామానికి చెందిన సానబోయినమల్లయ్యకు లివర్ ఇన్ఫెక్షన్‌తో తీసుకెళ్లగా ఐసీయూ ఉంచి కడుపులోనుండి దాదాపు రెండు లీటర్ల చీము తీయడం జరిగింది 15 రోజులు హాస్పిటల్ లో వైద్యం అందించి పెషేంట్ కోలుకోవడంతో ఈ రోజు డిస్టర్బ్ చేయడంతో విశాల హృదయ డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ గారికి కృతజ్ఞతలు తెలుపుతున్న పెషేంట్ కుటుంబ సభ్యులు

## సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట:**భూంపల్లి మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయిలు, పోతారెడ్డి పేట 10 లక్షల రూపాయలు, నిధుల ద్వారా మంజూరైన సిసి రోడ్ల నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, కూడావెల్లి చైర్మన్ ఊషయ్య గారి రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు మంద చంద్రసాగర్, పాతూరి శ్రీనివాస్ గౌడ్, అబ్బుల ఉమారని బాలా గౌడ్,మాజీ సర్పంచులు గుండా శంకర్, పోతారం అనసూయ ప్రతాప్,మండల ప్రధాన కార్యదర్శి కోనపు రం బాల్ యాదవ్, జిల్లా నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి,



మహిళా అధ్యక్షురాలు కూతురు సుమలత, కూడా వెల్లి డైరెక్టర్ పుద్దోజి ప్రభాకర్ చారి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పూదూరి దయాక




ర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాత్తే వెంకటేశం, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి,బ్యాగరి నవీన్,మైపాల్ యాదవ్, గోపరి రమేష్,గడ్డం యాదగిరి,ఎల్లం యాదవ్,బాలమల్లు, మె ార్టీ సెల్ నాయకులు నిజాం, చందు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీ రఘునందన్ కు వినతి పత్రం

**బిజెపి పార్టీ కార్యకర్తలు**
**గ్రామాల్లో నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి**
**4 కెనాల్ ద్వారా వెంటనే నీటిని వదలాలి**

**మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:**కొండపాక మండలంలో ఉన్న వివిధ గ్రామాల కాల్వలను నిర్మించి సాగునీరు ఇవ్వాలని కొండపాక మండల బిజెపి అధ్యక్షులు నీలం సత్యం ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యకర్తలతో కలిసి మెదక్ ఎంపీ రఘునందన్ రావును హైదరాబాద్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మల్లన్న సాగర్ నుంచి తపస్ పల్లి రిజర్వాయర్ కు అండర్ గ్రౌండ్ కాలువను త్వరగా పూర్తిచేసి భూములు కోల్పోయిన వారికి పరిహారం ఇప్పించాలన్నారు, గత ప్రభుత్వంలో కొన్ని కారణాల వల్ల ఈ గ్రామాలకు కాలువలు ఆగిపోవడం జరిగిం





దని, మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుంచి మర్పడగా, రాంపల్లి, దుద్దెడ, బందారం, అంకిరెడ్డిపల్లి గ్రామాల్లోకి కాల్వలను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, దాదాపు మండలంలోని అన్ని గ్రామాల్లో రైతుల పంటలు నీరు లేక ఎండిపోతున్నా యని,ఎంపీని కోరారు. కొండపాక మండలం రైతులు, ప్రజా ప్రతినిధులు,బిజెపి మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సహాయ సహకారాలు అన్నివేళ అండగా

### మండల బిజెపి అధ్యక్షుడు రమావత్ నరి.నాయక్



**మనప్రజాప్రతినిధి//పాలకీడు:**సూర్యాపేట జిల్లా పా లకీడు మండలం మూసి ఒడ్డు సింగారం గ్రామంలోని అంబేద్కర్ కాలనీ నందు రామాలయ గుడి నిర్మాణ దశలో ఉన్నదని తెలుసుకొని మండల బిజెపి అధ్యక్షుడు రమావత్ నరి.నాయక్ రావడం జరిగింది గుడి నిర్మాణానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తానని అన్నివేళ అండగా ఉంటానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామాయణ ట్రస్ట్ సభ్యులు నకర కంటి. శ్రీశైలం, శ్రీను, మస్తాను, వెంకటయ్య, దుర్గయ్య, వెంకటయ్య, కాశయ్య, శివ, పోతుగంటి మధు ఇతరులు పాల్గొనడం జరిగింది. ఎవరైనా దాతలు ఉంటే గుడి నిర్మాణానికి సహకరించగలరని వేడుకుంటున్న మా ఫోన్ పే నెంబర్లు. 9160185515,9502336248.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 9:**చేగుంట మండలం జేత్రం తండ గ్రామ పరిధిలోని రేద్య తండ & హనుమంతు తండ నూతన దేవాలయం లో శ్రీశ్రీశ్రీ మెరామ & శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ యొక్క విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరైన దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి,అనంతరం స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమాలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు,ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు వడ్ల నవీన్ కుమార్,ఉపాధ్యక్షులు మాసాయిపేట్ శ్రీనివాస్,ఓబీసీ సెల్ ఆంజనేయులు,ఎస్సీ సెల్ స్టాలిన్ నర్సింలు,ఎస్టీ సెల్ ఫకీర్ నాయక్,ట్రెజరర్ బాల్ రెడ్డి,కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్, సాయికుమార్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,సోలిపేట ప్రసాద్ రెడ్డి, భాబ్య నాయక్, రతన్ నాయక్,వాసు నాయక్,రాజేందర్ నాయక్, తండ ప్రజలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## నూతన కమిటీ ఎన్నిక

### దుద్దెడ అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక కొమ్ము లక్ష్మణ్,పల్లె రాజశేఖర్







**మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:** దుద్దెడ లోఆదివారం రోజ అంబేద్కర్ సంక్షేమ సం ఘం సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసు కొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు.అధ్యక్షులుగా కొమ్ము లక్ష్మణ్, ప్రధా న కార్య దర్శిగా పల్లె రాజశేఖర్, కోశాధికా రిగా బాకీ రాజశేఖర్, ఉపాధ్యక్షు లుగా పిల్లి అశోక్, కొమ్ము నర్సింలు, సహాయ కార్యదర్శులుగా బాకీ కరుణాకర్, పల్లె సురేష్, క్రీడల కార్యదర్శిగా కాటపాక సంపత్, ప్రచార కార్యదర్శులుగా రోషిలి నాగరాజు,చినిగారి రామకృష్ణ, సాంస్కృతిక కార్యదర్శిగా పల్లె బాబు, కార్యనిర్వాహణాధికారిగా బండమీది గోపాల్ ఎన్నికయ్యా రు.ఈ సందర్భం గా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనే ధ్యేయంగా,సమాజ శ్రేయస్సు కోసం క్రమశిక్షణతో కూడిన నడవడికతో పూజ్యుడు బాబా సాహెబ్ అంబెడ్కర్ సూచిం చిన దారి లో నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరెకటిక సభను జయప్రదం చేయాలి

### బిఅరెకటిక మండల అద్యక్షుడు గజబింకార్ అశోక్



**మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట భూంపల్లి:** మంగళవారం రోజు సాయంత్రం నాలుగు గంటలకు రవీంద్ర భారతిలో జరిగే ఆరెకటికల సమావేశానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ఇతర మంత్రులు ఎమ్మెల్యేలు సభకు హాజరు అవుతున్నారని.అక్బర్ పేట భూంపల్లి మండల అరెకటికల మండల అద్యక్షుడు గజబింకార్ అశోక్ తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ...మన ఉమ్మడి మిరుదొడ్డి, దుబ్బాక మండలాలతో పాటు సిద్దిపేట జిల్లా ఆరెకటికే ముద్దుబిడ్డ లు యువతీ యువకులు మేధావులు మహిళలు సభకు బారిగా హాజరయ్యి సభను విజయవంతంగా జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి వీడిసి విధానాన్ని రద్దు చేయాలన్నారు. 500. కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి దాని కోసం ఒక జీవోను నిర్మించాలన్నారు.యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ యాబై లక్షలు ఇవ్వాల్సిందే నని కోరారు.మా వృత్తి యందు జీవనాన్ని గడిపినటువంటి పయోవృద్ధులకు పింఛన్ రూపంలో ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని కోరారు.బీసీడీ నుండి బీసీ ఏ గా మార్చాలని దాని కోసం ప్రత్యేక జీఓ అమలు పరచాలన్నారు. ప్రత్యేక హాస్టలను అరికటిక బిడ్డలకు విద్యలో ముందుండేలా నిర్మించాలన్నారు. వైన్ షాప్ టెండర్లు 30 రిజర్వేషన్ కల్పిస్తూ జీవోలు అమలుపరచాలన్నారు.

## 135 సంవత్సారాల కాంగ్రెస్ పార్టీ ముందు "గూడెం"ఓ బచ్చా



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 09:**పటాన్ చెరువు ఫిరాయింపు ఎం. ఎల్. ఏ. గూడెం మహిపాల్ రెడ్డి" "కాంగ్రెస్ పార్టీని"ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలు పసలేనివి, "పనికిరాని వని,వీటిని తీవ్రంగా ఖండిస్తు న్నట్లు సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ నాయకులు, చీళ్ళ నాగేశ్వరరావు,పసల ఏడుకొండలు ఒక పత్రికాప్రకటనలో తెలిపారు. సుదీర్ఘకాలం దేశాన్ని, రాష్టాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ, ప్రపంచస్థాయి అభివృద్ధి గావించిందని భారతదే శనికి స్వాతంత్ర్యం తెచ్చిందని,తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, 135 ఏళ్ల వయస్సున్న కాంగ్రెస్ పార్టీ ముందు ""గూడెం""ఓ బచ్చా అని, నోటి దురుసు మాటలు, రౌడియిజం, కె. సి.అర్ పాలనలో సాగిందేమో కాని, ఇప్పుడు వాటికి కాలం చెల్లిందని గూడెం గుర్తు పెట్టుకోవాలని వారు తీవ్రంగా హెచ్చరించారు.

## నిరుపేదా కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సంద్రుగు శ్రీకాంత్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 9:**చేగుంట మండలం బి కొండా పూర్ గ్రామంలో పెద్ద పోత మైసవ్వ ఇటీవల కాలంలో మరణించిన విషయం తెలుసుకున్న దుబ్బక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ వారి కుటుంబానికి 50కిలోల బియ్యం,ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలోకొండాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బేగరి రమేష్. కత్తుల నర్సిములు. వడియారం ప్రభాకర్. పెద్ద పోత చెంద్రం. పోటెల్ బాలరాజు సిద్దిరాములు సహాదేవ్. తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయురాలు పురస్కారం అవార్డు

**రాజుల కండ్రిగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలికి... ఉత్తమ ఉపాధ్యాయురాలు పురస్కారం అవార్డు.......**



**మన ప్రజా ప్రతి నిధి//ఏర్పేడు:**తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మడిబాక గ్రామపంచాయతీ రాజుల కండ్రిగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఉత్తమ మహిళ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడం, మరియు సావిత్రిబాయి పూలే అవార్డు అందుకున్న సుభాష్ ఉపాధ్యాయురాలు సర్పంచ్ కడివెళ్ళ చెంగల్ రాజు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. హెడ్మాస్టర్ శ్రీరాములు, టీచర్ రత్న కుమార్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. టీచర్ రత్నకుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయురాలు అవార్డు రావడం గర్వకారణమన్నారు.పిల్లల్ని తన బిడ్డాల్లా చూసుకుంటుదని, చదువుల విషయంలో కూడా రాజీ పోదని రాజులకండ్రిగ గ్రామ పిల్లలతల్లిదండ్రులు మరియు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు

**ఇద్దరికీ స్వల్ప గాయాలు**



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:**రాజీవ్ రహదారి పైన నిద్రమత్తులో చెట్టును ఢీకొట్టడంతో భార్యాభర్తలకు గాయాలయ్యాయి. ఈ ఘటన కొండపాక ఎక్స్ రోడ్ దాటాక గౌరయపల్లి స్టేజి వద్ద చోటు చేసుకుంది. హైదరాబాద్ సనత్ నగర్ నుంచి ధర్మపురి దేవదర్శనానికి వెళుతుండగా ఉదయం 6 గంటల సమయంలో నిద్రమత్తులో ఉండటం వలన చెట్ల పొదల్లోకి వెళ్ళింది. సందీప్ 36, స్వల్ప గాయాల, అనిలా కు తీవ్ర గాయాలు కాగా స్థానికులచే సమాచారం అందుకున్న కొండపాక 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలెట్ మహేష్ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన బాధితులను ప్రథమ చికిత్స అందిస్తూ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఏపీలో ఎండలకు తోడు వడగాల్పులు ఈ జిల్లాల్లో భీతావహం

**అమరావతి:**ఏపీలో ఎండల తీవ్రత అనూహ్యంగా పెరుగుతోంది. ఉక్కపోత జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. నడి వేసవి రాకముందే రోళ్లు పగిలేలా ఎండలు కాస్తోన్నాయి. ఫలితంగా ప్రజలు రోడ్ల మీదికి రావాలంటే హడలిపోయే పరిస్థితి నెలకొంది. ఇది ఇప్పట్లో ఆగేలా కనిపించట్లేదు. ముమ్మందు ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశాలు లేకపో లేదు.ఇప్పటికే పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రత దిమ్మతిరిగేలా చేస్తోంది. ఇదే తరహా వాతావరణం మరి కొన్నిరోజుల పాటు కొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తోన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ పగటి ఉష్ణోగ్రత భారీగా నమోదవుతుందని, వడగాల్పులు వీస్తాయని స్పష్టం చేస్తోన్నారు.పెరుగుతున్న ఎండలకు వడగాల్పులు తోడు కానున్నాయి. వేడి గాలులు మరింతగా జనాన్ని ఇబ్బందులకు గురి చేస్తోన్నాయి. పలు జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రత నమోదవుతోంది. అనేక మండలాలు వడగాల్పుల బారిన పడుతున్నాయి. ఉదయం నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉంటోంది. మధ్యాహ్నానికి ఇంట్లో నుంచి అడుగు బయటపెట్టలేని పరిస్థితి ఏర్పడుతోంది.మార్చి నెల మొత్తం కూడా ఉత్తరాంధ్ర, రాయలసీమల్లో ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. చిత్తూరు, అన్నమయ్య రాయచోటి, తిరుపతి, అనంతపురం, శ్రీసత్యసాయి పుట్టపర్తి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని ఏపీ ఎస్డీఎంఏ తెలిపింది.శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని, ప్రజలు ఎండలో బయటకి వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్త చర్యలను తీసుకోవాలని ఏపీఎస్డీఎంఏ సూచించింది.

## శ్రీవారి భక్తులకు అలర్ట్ తిరుమలలో ఈకేవైసీ తప్పనిసరి?

**తిరుమల :**తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శుక్రవారం నాడు 67,127 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 22,910 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.47 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో తొమ్మిది కంపార్ట్‌మెంట్లలో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచివున్నారు.

# అటవీ కార్మికుడికి చికిత్స పొందుతూ మృతి

**టీటీడీ అటవీ కార్మికుడికి ప్రమాదం**
**చికిత్స పొందుతూ మృతి**
**'25 లక్షల నష్టపరిహారం కై...**
**సిఐటియు డిమాండ్'...**



**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా:**"టీటీడీ యాజమాన్యం అటవీ కార్మికులకు న్యాయం చేయాలి: కందారపు మురళి విజ్ఞప్తి" తిరుమల నందకం ఏరియాలో విధుల్లో ఉన్న టిటిడి అటవీ కార్మికుడు పి. యానాదయ్య (59)ఆదివారం నాటి ఉదయం 8.30 గంటల సమయంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పై నుంచి కిందపడి, కాళ్ళ మీదుగా ట్రాక్టర్ చక్రం ఎక్కడంతో యానాదయ్య తీవ్ర గాయాలకు గురయ్యారు.యానాదయ్యకు ప్రమాదం జరిగిన వెంటనే ఆయనతోపాటు విధుల్లో ఉన్న అటవీ కార్మికులు హుటాహుటిన అశ్విని ఆసుపత్రికి తరలించారు.అశ్విని ఆసుపత్రిలో యానాదయ్య ప్రాథమిక చికిత్స అందించి తిరుపతిలోని బర్డ్ ఆసుపత్రికి తరలించారు. బర్డ్ ఆసుపత్రిలో యానాదయ్య పరిస్థితి విషమించటంతో స్విమ్స్ కు తరలించారు.స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యానాదయ్య మరణించారు. యానాదయ మృతి వార్త తెలుసుకున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి హుటాహుటిన స్విమ్స్ ఆసుపత్రికి చేరుకొని కార్మికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. టీటీడీ అటవీ విభాగంలో వయసు పైబడిన వారికి వారు చేయలేని పనులు అప్పజెప్పి వారి మరణానికి టిటిడి అధికారులు కారణమయ్యారని ఆరోపించారు.యానాదయ్య కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించి,ఆయనపై ఆధారపడి ఉన్న వారి కుటుంబ సభ్యులలో ఒకరికి టీటీడీలో శాశ్వత ఉద్యోగం కల్పించాలని కందారపు మురళి డిమాండ్ చేశారు.యానాదయ్య 59 ఏళ్ల వయసులోనూ చాలా చురుకైన వ్యక్తని, యూనియన్ కార్యకలాపాల్లో చురుగ్గా ఉంటారని,మూడున్నర సంవత్సరాల పాటు నిర్వహించిన నిరాహార దీక్షా శిబిరంలో ఆయన నిర్వహించిన పాత్ర కీలకమైందని కందారపు మురళి గుర్తు చేశారు.టిటిడి అధికారులు యానాదయ్య కుటుంబాన్ని ఆదుకోని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కందారపు మురళి ప్రకటించారు. యానాదయ్య మృతదేహాన్ని సందర్శించిన వారిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, కృష్ణ, కృష్ణమూర్తి, స్విమ్స్ కాంట్రాక్టు వర్కర్స్ సీనియర్ ప్రధాన కార్యదర్శి రవి గోపి తదితరులు పాల్గొన్నారు. కందారపు మురళి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి..

# స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి

**మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**




**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 09 మార్చ్**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాడీ ఫ్రీజర్ (శవ పేటిక) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందిస్తున్న బాడీ ఫ్రీజర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రజల అవసరాలకు అనుగుణంగా అత్యవసర సమయంలో మనిషి మరణిస్తే బాడీ ఫ్రీజర్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మనవ సేవే మాధవ సేవా అనే ఆలోచనతో ఇంత చక్కటిని కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అలయన్స్ క్లబ్ వారికి అభినందనలు తెలిపారు.ఇంకా మునుముందు అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేయాలనీ అన్నారు. అనంతరం అలయన్స్ క్లబ్ సభ్యులకు మెంబర్ షిప్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ ఇంటర్ నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, డాక్టర్ కవ్వంపల్లి అనురాధ, అలయన్స్ క్లబ్ ఇల్లంతకుంట అధ్యక్షులు అల్లాడి ఆనంద్ శర్మ, ప్రధాన కార్యదర్శి కూనబోయిన బాలరాజు,పీ. ఆర్.వోబండారి నర్సయ్య, అంతగిరి వినయ్ కుమార్, ఎం. రాజు అలయన్స్ క్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# తమ్మినేని వీరభద్రంను కలసి వినతి పత్రం

## అందించిన కిష్టారం సైలోబంకర్ బాధితులు



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 09:**మా నివాస గృహాలకు అతి సమీపంలో సింగరేణి సంస్థ వారు ఏర్పాటుచేసిన సైలోబంకరు కారణంగా ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఇప్పటి వరకు రోగాలతో అనేకమంది మరణించారని ఈ నేపథ్యంలో సైలోబంకరు సమస్యకు మీ ద్వారానైనా మాకు న్యాయం జరిగేలా చూడాలని సత్తుపల్లి మండలం కిష్టారం లోని అంబేద్కర్ నగర్ ,బీసీ కాలనీకి చెందిన సైలోబంకర్ బాధితులు ఆదివారం రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ వచ్చిన సిపిఐ (ఎం )మాజీ రాష్ట్ర కార్యదర్శి, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం కు వినతిపత్రం అందిస్తూ విషయాన్ని వివరించారు. సైలోబంకరు వెదజల్లే బొగ్గురేణువులతో కూడిన దుమ్ము ధూళి కారణంగా శ్వాసకోస వ్యాధులు సోకుతున్నాయని, మా కాలనీలో రోగాలు లేని ఇల్లు ఉండదన్నారు .తాగునీరు కూడా కలుషితమవుతుందన్నారు .సైలోబంకరు వెదజల్లుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు సింగరేణి వారు ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకపోగా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని తమ్మినేనికి తెలిపారు. సైలోబంకరు కాలుష్య వ్యతిరేక పోరాట సమితి ఏర్పాటు చేసుకొని 2025ఫిబ్రవరి 10వ తేదీ నుంచి సింగరేణి ఆస్తులకు ఎలాంటి నష్టం కలగకుండా శాంతియుతంగా రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నట్లు తమ్మినేని కి చెప్పారు .అయినా సింగరేణి వారు తమ మొరను ఆలకించడం లేదన్నారు.మీరైనా కలగజేసుకొని సైలోబంకరు సమస్యకు పరిష్కారం చూపి కాలుష్యం నుంచి మమ్మల్ని రక్షించాలని బాధితులు తమ్మినేని వీరభద్రం కు అందించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. సిపిఐ( ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి ,జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తమ్మినేనిని కలిసి వినతి పత్రం అందించిన వారిలో సైలో బంకర్ నిరసన దీక్షల కమిటీ సభ్యులు మారోజు నాగేశ్వరరావు, కడారి మదీనా ,పాలకుర్తి నాగేశ్వరరావు, వాడవల్లి కోటేశ్వరరావు ఉన్నారు..

# ప్రమాదకరంగా నర్సాపూర్ 2 వార్డ్ బైపాస్ రోడ్( జంక్షన్)..



**నర్సాపూర్ బైపాస్ జంక్షన్ లో కనీసం లైట్లు లేని పరిస్థితి...**
**ప్రతిరోజు పదుల సంఖ్యలో ప్రమాదాలకు దారితీస్తున్న**
**నరసాపూర్ బైపాస్ రోడ్డు.....**
**ఎర్రబోలు రాజిరెడ్డి**
**సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ..**



**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:**సిద్దిపేట మున్సిపాలిటీ రెండో వార్డు నర్సాపూర్ బైపాస్ జాతీయ రహదారిపై నిత్యం వందల సంఖ్య లో రహదారిపై ప్రతీ గంటకు కనీసంగా వేయిల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రోడ్డు దాటాలంటే ప్రజలు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంది. రాత్రి సమయంలో జాతీయ రహదారిపై ప్రయాణికులు దాటలేని పరిస్థితి నెలకొంది.అనేక ప్రమాదాలు జరిగి చాలామంది చనిపోవడం జరిగింది.టుబిహెచ్కె డబల్ బెడ్ రూమ్ కు వెళ్లాలన్న ,ఆఫీసుకు వెళ్లాలన్నా,అత్యవసర పనికి,విద్యార్థులు స్కూల్, కళాశాలకు వెళ్లాలన్నా ట్రాఫిక్ ఇబ్బందులను చవిచూస్తూ ముందుకు సాగాల్సి వస్తోంది.రహదారిపై ప్రమాదాలు జరగకుం డా కొన్ని ఇండికేటర్స్ రేడియంతో కూడినటువంటి జాలీలు బోర్డులు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు జరగకుండా ఉంటాయి.. దయచేసి ఇప్పటికైనా టోల్గేట్ మేనేజ్మెంట్ యాజమాన్యం మరి యు రోడ్ సేఫ్టీ అధికారులు పర్యవేక్షించి ప్రజల సుముఖంగా రాకపోకలు సాగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం ప్రమాదాలకు అవకాశం ఉన్న చోట హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని కోరారు.అదేవిధంగా నర్సాపూర్ జంక్షన్ దగ్గర రాత్రి సమయంలో లైట్స్ లేని పరిస్థితి దానివల్ల చాలా ప్రమాదాలు జరిగి చాలామంది ప్రాణాలను పోగొట్టుకోవడం జరుగుతుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే అక్కడ లైట్లు వేసి ప్రమాదాలు జరగకుండా ఇండికేట్ బోర్డులను రేడియం తో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.